నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com



## ముగిసిన శిక్షణా తరగతులు



నవతెలంగాణ -బాలానగర్

మండల పరిధిలోని 37 గ్రామ పంచా యతీలలో విధులు నిర్వహిస్తున్న వివిధ గ్రామాలల్లో గృహాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్న వాటర్ మినులకు నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు మిషన్ భగీరథ అధికారులు నిర్వహించారు నెల నాలుగో తేదీ నుండి 8వ తేదీ వరకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1) సింగిల్ ఫేస్ మోటార్, 3-ఫేస్ మోటార్ రిపేర్లు ప్యానెల్ బోర్డ్ పై పరీక్ష 2) నీటి నాణ్యత అవగాహన పరీక్షలు 3) ప్లంబింగ్ పై అవగాహన కార్యక్రమం 4) హ్యాండ్ పంప్ పై అవగాహన పరీక్షలు గ్రామ మంచినీటి సహాయకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డి ఈ ఈ అర్చన. ఏఈ అభినవ్, మిషన్ భగీరథ అధికారులు శివకుమార్, శ్రీనివాస్, మురళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## హెచ్‌ఓడిల పని మెరుగుపడాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వాస్పత్రిలోని అన్ని విభాగాల హెచ్‌ఓడి లు పని విధానం మరింత మెరుగుపరుచుకోవాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు. మంగళ వారం ఆస్పత్రి పని విధానంపై సమీక్ష నిర్వహి ంచారు. ఆరోగ్యశ్రీ కేసు లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొ న్నారు. సీజన్ వ్యాధుల వివరాలను ఆవి భాగాల పనితీరును సమీక్షించుకోవాలని సూచి ంచారు. కొత్త పీజీ సీట్స్ కోసం కార్య చరణ ప్రణాళిక లను సిద్ధం సూచించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల హెచ్వోడీలు పాల్గొన్నారు.

## డీడీగా సుదర్శన్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ గా నూత నంగా బాధ్యతలను చేపట్టిన సుదర్శన్ ను మంగళవారం జాతీయ మాలల ఐక్య వేదిక ఉద్యోగుల సంఘం పక్షాన మర్యాద పూర్వకంగా రాష్ట్ర అధ్య క్షులు ధూమర్ల నిరంజన్ తెలిపారు. ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విషయం, హాస్టల్లో అందు తున్న భోజనం, విద్యార్థులకు స్థానపు గదులు, టాయిలెట్స్,విద్యార్థులు ఎదు ర్కొంటున్న పలుసమస్యలను దృష్టికి తెస్తూ చర్చిం చడం జరిగిందన్నారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్, జిల్లా కార్యదర్శులు కరుణయ్య, శివకుమార్,మహేష్,విష్ణు,మనోహర్ పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ వాక్యాలు ఉపసంహరించుకోవాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జనరల్ ఆస్పత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఉపసం హరించుకోవాలని తెలం గాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ విభాగాల కార్మికులు సూప రింటెండెంట్ వ్యాఖ్యాలను ఖండిస్తూ నిరసించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ కి కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన జీత భత్యాలపై పీఎఫ్ ఈఎస్ఐ లపై, కాంట్రాక్టర్ ఏజెన్సీ అవినీతిలపై, కార్మికులపై జరుగుతున్న వేధింపులపై, సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటికీ దాదాపు 7 ఫిర్యాదులు అందజేయడం జరిగిందని కానీ వీటిపై ఏ ఒక్క చర్య తీసుకోకుండా దాటవేసే సమాధానాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సూపరిండెంట్ పై కార్మికులకు చాలా గౌరవం ఉన్నదని కానీ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న కొద్దీ మంది వ్యక్తులకు, ఏజెన్సీ నిర్వాహకులకు అనుకూలంగా ఆయన అడుగులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు చెన్నయ్య మొగులన్న రంగన్న దేవానంద్ భాస్కర్ యాదయ్య రాఘవేందర్ నరసింహ అంజి లోకేష్ వీరాంజనేయులు శంకర్,మన్యం,నైసన్ మున్న శ్రీనివాస్,గంగాధర్,రాఘవేందర్, మహేష్, పద్మ సత్యమ్మ,చంద్రకళ, వరలక్ష్మి,సునీత,పద్మ,చెన్నమ్మ, సుధా, అరుణ,భాగ్యలక్ష్మి,పద్మ సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వంటసరుకు పంపిణీ



నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబుపేట గ్రామపంచాయతీ పరిధి.లోని మహిళా మణులకు ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి మనవడు అధృత్ కృతాన్ చారి పుట్టినరోజు సందర్భంగా దసరా పండు గకు సరిపడా మహిళలకు వంట సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కుటుంబం బంధు మిత్రులు నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్ర మం విజయవంతంగా నిర్వహించారు .తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్ర మాలు పేదల కోసం,అండగా ఉంటామని తమ ట్రస్ట్ పనిచేస్తుందని అన్నారు.

## తాగునీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ పూర్తి

నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో తాగునీటి సరఫరాలో పనిచేసే సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారుల ఆధ్వర్యంలో మొదటి విడతగా నాలుగు రోజుల పాటు శిక్షణ పూర్తి అయ్యిందని ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ అర్చన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు సరైన సమయంలో తాగునీరు సరఫరా అయ్యే విధంగా పనిచేయాలని సూచించారు. మొదటి రోజు సింగిల్ ఫేజ్,ఐదు ,ఏడు హెచ్‌పీ మోటర్ ,వాటర్ క్వాలిటీ టెస్టు సంబంధించిన శిక్షణను కామారం శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. రెండు మూడోరోజు పైపు లైన్ లీకేజీ సంబంధించిన శిక్షణను నాన్యనాయక్ ఇచ్చారు. నాలుగో రోజు చేతి పంపు రిపేర్ అక్బర్‌ఖాన్ శిక్షణ ఇచ్చారని అసిస్టెంట్ ఇంజనీర్ శమీ ఉల్లాఖాన్ తెలిపారు. రెండో విడత కూడా మరింత తాగునీటి సహాయకులకు నేటి నుంచి శిక్షణ ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ అర్చన ఎంపీడీవో జయరాం నాయక్ ఎంపీఓ భద్రు నాయక్ అసిస్టెంట్ ఇంజనీర్ శమీ ఉల్లాఖాన్ ఆయా గ్రామాల తాగునీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.



## డీఎస్సీలో విస్లావత్ అనూష ప్రతిభ



నవతెలంగాణ- నవాబ్‌పేట

నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామపంచాయతీ సత్రోనిపల్లి తండా నివాసి విస్లావత్ తారాబాయి చందర్ నాయక్ దంపతుల కుమార్తె విస్లావత్ అనూష ఈ సంవత్సరం జులైలో నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో 76.03 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 15వ ర్యాంకు,ఎస్టీ కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించింది. విస్లావత్ అనూష విద్యాభ్యాసం తన స్వంత తాండా లో 1వ తరగతి నుండి రెండవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల సత్రోనిపల్లి తండా,మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఆశ్రమ పాఠశాల కల్వకుర్తి,6 తరగతి నుండి 10 తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాల కల్వకుర్తి, డిగ్రీ,బిఈడి పల్లవి కళాశాల పరిగిలో పూర్తి చేశారు. ఈ శుభ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో తమ బంధువులకు మిత్రులకు చేప్పుకుని సంతోషం వ్యక్తం చేశారు. విస్లావత్ అనూషను పలువురు ప్రముఖులు అభినందించారు. నేడు ఎల్‌బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఉపాధ్యాయ నియమాయక పత్రం అందుకోనున్నట్లు విస్లావత్ అనూష తెలిపారు.

# చెరువులు మురికి కూపాలు

- దుర్గంధం వెదజల్లే వాసన
- చెరువులోకి వదలుతున్న డ్రైనేజీ నీరు
- కోట్లు ఖర్చు చేసి మినీ ట్యాంకుబండుగా మార్చి
- వ్యర్థాలను నిరోధించలేని స్థితి
- ఊరి చెరువు చేపలు, పశువుల తాగునీటికి దూరం అవుతున్న వైనం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గతంలో మహబూబ్‌నగర్ నడిబొడ్డున ఉండే పెద్ద చెరువు. ఈ ప్రాంతానికి సాగు,తాగునీరు అందించేది. అంతేగాకుండా చెరువులల్లో చేపలను పట్టి వందలాది మత్స్యకార్మికులు జీవనోపాధి పొందేవారు. ఇక పశువులు, పక్షులకు దాహార్తి తీర్చేది. ముఖ్యంగా పట్టణం మొత్తం భూగర్భ జలాల నీటిమట్టం పెరిగి తాగునీటిని అందించేది. ఇప్పుడా పరిస్థితులు లేవు. కట్టమీది నుంచి పోవాలంటేనే దుర్గంధం వెదజల్లుతోంది. ట్యాంకు బండ్ పేరుతో సుందరీకరణ పనులు చేశారు. పాదాచారుల కోసం ఐకాన్ వంతెన నిర్మించారు. ట్యాంక్‌బండ్‌లో తిరగడానికి ఓ మర పడవను సైతం ఏర్పాటు చేశారు. కట్ట వెడల్పు పెంచి పర్యాటక కేంద్రంగా శిల్పారామం ఏర్పాటు చేశారు. ఇంత చేసినా.. మురికి నీరు రాకుండా నివారించలేక పోతున్నారు. పట్టణం వ్యర్థాలు మొత్తం చెరువులోకి చేర్చుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను చెరువులోకి మళ్లించారు. పక్కనే బేకరితో పాటు చిన్న పరిశ్రమలు ఉన్నాయి. వీటి నుంచి వెలువడే వ్యర్థాలను సైతం చెరువులోకి వదలుతున్నారు. ఇప్పటికైనా పాలకులు చెరువుల పరిరక్షణలో భాగంగా నీటిని శు ద్ధి చేసి మురికి వెదజల్లకుండా చేయాలని ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.

ఇక నాగర్‌కర్నూల్ కేసరి చెరువు, వనపర్తి తాళ్లచెరువు రెండింటిలోకి వ్యర్థాలు వస్తున్నాయి. నాగర్‌కర్నూల్ కేసరి సముద్రంలోకి మురికి నీరు రాకుండా పక్కదారి మళ్లించడానికి కొంత ప్రయత్నం చేశారు. అమధ్యలోనే ఆగిపోయింది. దీంతో పట్టణ వాసులు విసర్జించిన మలమూత్రాలు చిన్న పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం మొత్తం నీటిలో కలిసిపోతుంది. ఇక వనపర్తిలో ఉండే తాళ్ల చెరువు పరిస్థితి ఇలాగే ఉంటుంది. మురికి నీరు రాకుండా అడ్డుకునే ప్రయత్నం పాలకులు గతంలో చేయలేదు. ఇప్పటికైనా మురికి రాకుండా అడ్డుకొని చెరువులలో శుద్ధమైన నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు తెలిపారు. ఇక నారాయణ పేట, గద్వాల జిల్లా వ్యర్థాలను కృష్ణలో కలిసేలా చేస్తున్నారు. రాజుల నాటి కాలంలో తవ్విన కందకం నుంచి నీరు నేరుగా కృష్ణలోకి వెలుతోంది. నారాయణపేటతో పాటు ఇతర పెద్ద గ్రామాల వ్యర్థాలు మొత్తం కృష్ణ మండలం దగ్గర నదిలోకి కలిసి నది మొత్తం కాలుష్య బారిన పడుతుంది. ఇప్పటికైనా పాలకులు వ్యర్థాలను నివారించే ప్రయత్నం చేయాలని సామాజిక సేవ కార్యకర్తలు కోరుతున్నారు.

ఊరికి ఆదెరువుగా ఉన్నచెరువులు మురికి కూపాలుగా మారాయి. కోట్లు ఖర్చు పెట్టి మినీ ట్యాంకు బండ్‌గా మార్చినా నీటిలో కలిసే కాలుష్యాన్ని మాత్రం నియంత్రించ లేకపోతున్నారు. పట్టణంలోని మురికంతా డ్రైయినేజీ కాల్వల నుంచి చెరువులోకి మళ్లిస్తున్నారు. ఆహారంగా ఉపయోగపడే చేపలు సైతం కాలుష్యబారిన పడి చనిపోతున్నాయి. వాటిని ఆహారంగా తీసుకున్నా... ఆరోగ్యానికి హానికరమని డాక్టర్లు సైతం చెతున్నారు. సాయంకాలం అయ్యిందంటే చాలు చెరువు కట్టమీదికి అనేక మంది వచ్చి పట్టణ ప్రజలు సేదతీరుతుంటారు. చెరువులో ముక్కుపుటలు అదిరే వాసన వల్ల నేడు చెరువు దగ్గరకు రావాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల్లోకి వ్యర్థాలు రాకుండా డ్రైయినేజీని శుద్ధి చేయడమో లేక పక్కకు మళ్లించడమో చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

### చెరువుల నీటిని కాలుష్యం కానివ్వోద్దు



జిల్లా కేంద్రంలో పెద్ద చెరువు గతంలో ఈ పట్టణానికి ఆదెరువుగా ఉండేది. తాగునీటికి సాగునీటిని అందించడమే గాక మత్స్యకారులకు జీవనోపాధిగా ఉండేది. ఇప్పుడు అస్థవ్యస్థమైన డ్రైనేజీ వల్ల నీరంతా చెరువుల్లోకి వెలుతుంది. అధికారులు వెంటనే స్పందించి కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సుందరీకరణ సంగతేమో కాని సుందరమైన చెరువులో నీటిని శుద్ధి చేసే పనికి పాలకులు శ్రీకారం చుట్టాలి.

ఏ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ,మహబూబ్‌నగర్

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి : కలెక్టర్

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వానాకాలం 2024-25 సీజన్‌లో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) ఎస్.మోహనరావుతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు,జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ సీసీ.లు, ఏ.పీఏం.లు,సహకార శాఖ అధికారులు,పి. ఏసీ.ఎస్సిఈఓ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ట్రాన్స్ పోర్ట్ శాఖల అధికారులతో వానాకాలం వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక సమావేశం నిర్వహించి కొనుగోళ్ళ పై కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయటానికిఐకేపీ ద్వారా 95,,పి. ఏ .సి.ఎస్. 89 ద్వారా,డి.సి.ఎం.ఎస్ 4,ఇతరులు1మొత్తం 189 కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం,దొడ్డు రకం ధాన్యం సేకరణ కు వేరు వేరు గా కౌంటర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్ల జరగాలని ఆదేశించారు. జిల్లాలో ఎకరాలలో 1,92,646ఎకరాలలో వరి పంట సాగైనందున,మొత్తం 4,48,082 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నదని,సన్న ధాన్యం 3,85,632 మెట్రిక్ టన్నులు,దొడ్డు రకం 62450 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అంచనా వుందని,స్థానిక అవసరాలకు 89616 మెట్రిక్ టన్నులు,విత్తనం తయారీకి 89616 మెట్రిక్ టన్నులు,కొనుగోలు కేంద్రాలనకు 2,31,379 సన్న రకం,37470 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం,మొత్తం 2,68,850 మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సమావేశం లో డి ఆర్ డి ఓ నర్సింహులు , సివిల్ సప్లై అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి ఎం.విక్రమ్,జిల్లావ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా సహకార అధికారి శంకరా చారి,జిల్లా మార్కెటింగ్ అధికారి బాల మణి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వ నిర్వహించాలి : సీఐటీయూ



నవతెలంగాణ హన్వాడ

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వ నిర్వహించాలని జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్దగాలన్న అన్నారు. మంగళ వారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హన్వాడ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును ఎల్ఐసి ఇతర ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పగించరాదన్నారు. ప్రభుత్వమే నిర్వాహణ చేయాలన్నారు. 40 సంవత్సరాలుగా పోరాట చేసిన ఫలితంగా 2006లో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని, దీని ఫలితంగా భవననిర్మాణ కార్మికులకు భద్రతా, భరోసా ఏర్పడిం దన్నారు. ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వమే నిర్వాహణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినితి పత్రం అందజేసిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా జిల్లా నాయకులు తంకర కృష్ణయ్య ,కావలి శంకర్ తదితరులు ఉన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధాన్ని తక్షణమే ఆపాలి : సీఐటీయూ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ చేసిన యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధగాలన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించి,అనంతరం కార్మికులు నిరసన చేశారు. ముందుగా పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించి, వెల్ఫేర్ బోర్డును రక్షించాలన్నారు. ప్రభుత్వమే సంక్షేమ బోర్డును నిర్వహించి ప్రైవేట్ బీమా సంస్థలకు బోర్డును అప్పగించరాదన్నారు. ఐక్యరాజ్యసమితి ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ తీర్మాని ంచిందన్నారు, పాలస్తీనా నాలో గాయపడిన ప్రజలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ కు మద్దతు మాను కోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆముదాల చిన్న హన్మయ్య,ప్రధాన కార్యదర్శి కోట్ల రాములు, చౌదరి బుగ్గయ్య, ఆముదాల లక్ష్మయ్య,ఆముదాల చిన్నయ్య,కేహెచ్ రాములు, చౌదరి శ్రీనివాసులు, బోడ హన్మంతు,పిట్టల చిన్న వెంకన్న పాల్గొన్నారు.

## శీతాఫల గుజ్జు తయారీ కేంద్రాన్ని పరిశీలన

నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన శీతాఫల గుజ్జు తయారీ కేంద్రాన్ని ఎంపీడీవో జయరాం నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజ్జు తయారీపై కూలీలు పలు జాగ్రత్తలు పరిశుభ్రతను పాటించాలి అని సూచించారు. ఎప్పటి కప్పుడు తయారు చేసే విధానంపై ఇంచార్జిలు కూలీలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని తెలిపారు. శీతాఫలాలు కొనుగోలు విషయంలో ఎలాంటి అవాం తరాలు లేకుండా చూడాలని తెలిపారు. సీతా ఫలాలు కోనుగోలులో మద్దతు ధర ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ బద్రు నాయక్ ,ఏపీఎం జీవరత్నం , సీసీ కాంచన, మండల మహిళా అధ్యక్షురాలు ఉన్నారు.



## రేపు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

- మానసిక ఆరోగ్య బ్రోచర్ ఆవిష్కరణ
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మానసిక ఆరోగ్య సదస్సులు



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈనెల పది నుంచి వారం రోజుల పాటు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ , సండోజి హెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారిని మానసికంగా చైతన్య పరిచేందుకు తల పెట్టిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులకు సంబం ధించిన పూర్తి వివరాలతో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం, డాక్టర్ ఏ.రాకేష్ కుమార్, డాక్టర్ కృష్ణగోపాల్ బండారి సంయుక్తంగా రూపొందించిన మానసిక ఆరోగ్య బ్రోచర్‌ను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహా తెలంగాణ రాష్ట్ర సెక్రటేరి యట్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచనల మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినో త్సవాన్ని గ్లోబల్ క్యాంపె యిన్‌లో భాగంగా నిర్వహిస్తారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచించిన అధికారిక థీమ్ ప్రకారం 'పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది సమయం' అనే అంశంపై మానసిక రుగ్మతలను నివారించేందుకు తక్షణ అవ సరాన్ని హైలైట్ చేస్తు పని-సంబంధిత ఒత్తిళ్ల కారణంగా ఎక్కువ మంది వ్యక్తులు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశను అనుభవిస్తున్నందున వారిలో మానసిక ప్రశాంతత క్షీణిస్తున్నది. మానసిక ఆరోగ్యం పట్ల అందరికీ అవగాహన తప్పనిసరని, ప్రశాంతమైన జీవన విధానాన్ని వయసుతో సంబంధం లేకుండా అందరూ అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాల జిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం సమయ సూచిక తోపాటు వారోత్సవాల సందర్భ ంగా నిర్వహించే వివరాలు తెలిపారు. ఈ నెల10న పిల్లలకు, పదకొండున టీనేజ్ వారికి, పన్నెండున యువతీ యువకులకు, పదమూడో తేదీన బాలికలు ,స్త్రీలకు, పదునాల్గో తేదిన విద్యార్థులు నిరుద్యో గులకు, పదిహేనో తేదిన తల్లి దండ్రులకు వారోత్స వాల ముగింపు రోజు పదహారో తేదిన వాయో వృద్ధుల కొరకు విడివిడిగా మానసిక ఆరోగ్య ఉప యోగాలు మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు ఉచిత కన్సల్టేషన్ కౌన్సెలింగ్ సేవల కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 9440 488571 లేదా 04035717915 నెంబర్లపై ప్రతి రోజు తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మానసిక నిపుణులు పాల్గొన్నారు.

## భగీరథ నీరు అన్ని గ్రామాలకు అందాలి: ఈఈ



నవతెలంగాణ-మదనాపురం

మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు అందించే విధంగా కృషి చేయాలని ఈఈ మేఘారెడ్డి అన్నారు. మదనపురం మండల కేంద్రంలో ఆయా గ్రామాల మంచి నీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, శుద్ధి చేసిన స్వచ్ఛమైన నీరు అందించాలన్నారు. గ్రామ గ్రామాన సర్వీస్ మను షు లు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు నీటి సంరక్షణ, ఎలక్ట్రికల్ బోర్లు, పంప్ సెట్ నిర్వహణపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహ సీల్దార్ అబ్రహాంలింకన్, డీఈఈ జైపాల్ రెడ్డి, ఏఈఈ శివానంద్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ల్యాబ్ టెక్నీ షియన్లు అంజి, అశోక్, ప్రవీణ్, ఆయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల ఉమ్మడి మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ మంగళవారం మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 గ్యాస్ సిలిండర్ ధ్రువ పత్రాలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పత్రాలు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- దసరాలోపు పెండింగ్ జీతాలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు




కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికులతో పని చేయించే మల్టీపర్పస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ దసరా, దీపావళి పండుగలు ఉన్నా గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నాలుగు నెలల జీతాలు బకాయి ఉన్నాయన్నారు. జీతాలు రాకపోతే వారు ఎలా పండుగలు చేసుకోవాలని ప్రశ్నించారు. తక్షణమే దసరా లోపల జీతాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టినట్లు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్, జిల్లా కోశాధికారి పుష్ప, శీను, దాసు, వెంకటేష్, లక్ష్మన్న, రాజు నారాయణ, శ్రీను, కురుమయ్య, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్
- ప్రపంచ శాంతి కోసం నిరంతరం పోరాటం: సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు
- వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన




వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఎం టౌన్ కార్యదర్శి కురుమయ్య అధ్యక్షతన వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడి చేస్తూ నేటికీ సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ సంప్రదింపుల ద్వారా శాంతి కోసం అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలను అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు వమ్ము చేస్తున్నాయని విమర్శించారు. ఇజ్రాయిల్ యుద్ధ కాంక్షతో నిరంతరం ఇరాన్ పాలస్తీనా, విమోచన ఏమోన్, లెబనాన్ వంటి దేశాలపైన నిరంతరం దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ ఉద్రిక్తలకు కారణమవుతుందని విమర్శించారు. అమెరికా ఫ్రాన్స్, జపాన్, జర్మనీ వంటి దేశాలు తెరవెనుక ఉండి ప్రత్యక్ష యుద్ధానికి కారణమవుతూ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రాజకీయ సంక్షోభాలకు కారణమవుతాయని అన్నారు. ప్రపంచంలో చమరు సహజ వనరులు ఉన్న దేశాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం కోసం సామ్రాజ్యవాద దేశాలు తృతీయ, పేద దేశాలపై నిరంతరం దాడులకు పాల్పడుతున్నాయన్నారు. ఇప్పటికే పాలస్తీనాలో ఇజ్రాయిల్ యుద్ధ కాంక్ష వల్ల దాదాపు 8 శాతం జనాభా మరణించిందని, లక్షలాదిమంది పౌరులు ఆశ్రయం కోల్పోయారని, కొందరు వికలాంగులుగా మారారని పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల ద్వారా ఆర్థిక సంక్షోభాలను సృష్టించి అమెరికా ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవచ్చని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రపంచ యుద్ధాల వల్ల భారతదేశంపై కూడా ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాలు పడతాయని, దీని ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలకు ఈ యుద్ధాలు కారణమని ప్రపంచ యుద్ధాల వల్ల ఆయా దేశాల్లో పని చేస్తున్న భారతీయులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి తిరిగి భారతదేశానికి వస్తే ఇక్కడ కూడా సంక్షోభాలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో దురాక్రమణ పేరుతో ప్రజలను చంపడం సరైనది కాదని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, ప్రపంచ ప్రజలే కోరుకుంటున్న ఈ కాలంలో ఐక్యరాజ్యసమితి నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి అమెరికా దాని మిత్రదేశాలు అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల సంపదలు కొల్లగొట్టడానికి తమ ఆధిపత్యం కోసం దురాక్రమణ దాడులు చేయడం సహించరాదని అన్నారు. ప్రపంచ ప్రజలంతా పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతుంటే సామ్రాజవాదం అహంకారం తలకెక్కిన అమెరికా, ఇజ్రాయిల్‌ను ఎగదోస్తూ ఆయుధాలను సరఫరా చేస్తూ నిరీక్షణంగా నిరాయుధులను హతమార్చడం దారుణమన్నారు. వెంటనే పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడిని నిలిపివేసి ప్రపంచ శాంతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, సీపీఎం నాయకులు మండ్ల రాజు, దేవేందర్, రమేష్, సూర్యవంశం రాము, ఉమా, సాయిలీల, మహేష్, మధు, ఎస్.రాములు, సీపీఐ నాయకులు, శ్రీహరి, శ్రీరామ్, గోపాలకృష్ణ, కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ సోషలిజానిదే

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు




సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ-మదనాపురం

భవిష్యత్ సోషలిజందేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీపీఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపపంచంలో పెట్టుబడిదారి విధానం, అమెరికా, బ్రిటీష్ పెట్టుబడిదారీ దేశాలు సంక్షోభంలో ఉన్నాయని, కార్మిక వర్గ రాజ్యం సోషలిస్ట్ సమాజం చైనా, క్యూబా, ఉత్తర కొరియా, లావోస్ దేశాలు స్థిరంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ఎర్రజెండా పని అయిపోయిందన్న బూర్జువా మేధావుల నోళ్ళ మూతపడ్డాయని దాదాపు పది లాటిన్ అమెరికా దేశాల్లో ఎర్రజెండా గెలిచిందని, ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికలలో ఎర్రజెండా రెపరెపలాడిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు శ్రీలంకలో వచ్చాయని, నేడు ఏకంగా మార్క్సిస్టు నాయకులు దేశ అధ్యక్షుడయ్యారని తెలిపారు. భారతదేశంలో మతోన్మాద బీజేపీ అధికారంలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ఆయన విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ.15 లక్షల కోట్ల కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారని, పేదలపై జీఎస్టీ పేరుతో పన్నులు, ధరలు పెంచుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, హమాలీ కార్మికులకు, డ్రైవర్స్ ఇతర అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శిగా బొబ్బిలి నిక్సన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నరసింహ, రాములు, బాలస్వామి, కురుమన్న, శేఖర్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- పాన్‌గల్ మండల కార్యదర్శి బాల్యానాయక్




సమావేశంలో మాట్లాడుతున్న బాల్యానాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాన్ని ఎండగట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రేమద్దుల గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలనుపక్కన పెట్టి వ్యక్తిగత రాజకీయాలని ముందుకుతెస్తున్నాయని విమర్శించారు. మండలంలో నెలకొన్న సమస్యలను అధికారులు గాలికొదిలేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పది నెలలైనా అమలు చేయడంలేదన్నారు. ఈ నెల 24న పాన్‌గల్ మండల మహాసభలు. నవంబర్ 9,10 తేదీలో వీపనగండ్ల మండల కేంద్రంలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోసం ప్రతి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వేసిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య, వేణుగోపాల్, ఆంజనేయులు, భగత్, జములయ్య గ్రామ శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం నిర్వహించనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మండలానికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలకిష్టపురంలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాల పంపిణీ, ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం, మున్సిపల్ కార్యాలయం గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగ ళవారం ఆయన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లా కేంద్రంలోనీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా సఖి కేంద్రంలో సౌకర్యాలు, సమస్యలపై నిర్వాహకులను అడిగి తెలుసుకొని కేంద్రంలో నమోదైన కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టేందుకు అన్ని మతాలకు సంబం ధించిన పెళ్లిళ్లు జరిపించే పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నాయనే సమాచారం ముందస్తుగా తెలుసుకొని, బాధితులను రక్షించి సఖి కేంద్రానికి తరలించి పెద్దలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వరకట్నం, గృహ హింస వేధింపులపై వచ్చే ఫిర్యాదుల విషయంలో బాధ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సమస్య పరిష్కారం కాని పక్షంలో పోలీసు స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలపై ఫిర్యాదులకు 1098, మహిళలు గృహ హింసకు సంబంధించి 181 టోల్‌ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకో వాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ ఆర్‌డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, డీసీపీవో రాంబాబు, తహసీల్దార్ రమేష్ రెడ్డి, సీపీ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.



సఖీ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

### శ్యామ్ మ్యామ్ పిల్లలను గుర్తించాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లో స్యామ్ మ్యామ్ పిల్లలను తప్పులు లేకుండా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బరువు తక్కువగా ఉండి సరైన ఎదుగుదల లేని పిల్లలను ప్రణాళిక ప్రకారం గుర్తించాలని, పిల్లలకు ఎత్తు, బరువుతో పాటు చేతి జబ్బలు కొలిచి స్యామ్ పిల్లలను గుర్తించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 184 మంది స్యామ్ పిల్లలు, 723 మంది మ్యామ్ పిల్లలు ఉనట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ కలెక్టర్‌కు వివరించారు. మ్యామ్ పిల్లలకు బాలామృతం పౌష్టికాహారం అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహార లోపం కలిగిన పిల్లల వైద్య చికిత్స విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీడబ్ల్యూఓ లక్ష్మమ్మ, పంచాయతీ రాజ్ కార్య నిర్వహక ఇంజనీరు మల్లయ్య, జెడ్పీ సీఈఓ యాదయ్య, సీడీపీఓలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

### రహదారుల మరమ్మతు చేయండి

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బ తిన్న రహదారులకు మరమ్మతు పను లను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన సబ్ సెంటర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠ శాలలో పనులు పూరైనవాటికి వెంటనే బిల్లులు చెల్లించాలని, ఉపాధి హామీ పథకం కింద మంజూ రైన గ్రామ పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

### మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రంథాలయంలోని సదుపాయను పరిశీలించి పాఠకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పాఠకులకు అసౌకర్యం కల్గకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి

- 15 మందిపై కేసు నమోదు
- ఎస్పీ రావుల గిరిధర్



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం రంగాపూర్ శివారులోని కృష్ణానది ప్రక్కన ఓ గోదాంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సోమవారం స్పెషల్ సీసీఎస్, సీఐ రవిపాల్, పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, వనపర్తి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి 15 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేకాట స్థావరంపై దాడి వివరాలను వెల్లడించారు. పోలీసుల దాడిలో పట్టుబడిన 15 మందిని అరెస్టు చేసి రూ.6,35,600 నగదు, 4 కార్లు, 4బైక్ లు, 15 మొబైల్స్ ఫోన్లను స్వాధీనం చేసుకొని పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదైన వారి వివరాల ప్రకారం ధరూర్ మండలం గూడెం దొడ్డి గ్రామానికి చెందిన పల్లె వెంకటయ్య, గద్వాల్ మండలం దౌదర్పల్లి గ్రామానికి చెందిన దౌలు, రాయచూర్ జిల్లా మట్టిపేట ప్రాంతానికి చెందిన గుంజపల్లి వీరేష్, ధరూర్ మండలం పారుచర్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు, గద్వాలకు చెందిన అశోక్, ఎర్రవల్లికి చెందిన ఉప్పరి గోపాల్ ఉన్నారని ఎస్పీ తెలిపారు. అలాగే ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన మద్దిలేటి రాయచూర్ ప్రాంతానికి చెందిన జలీల్ భాషా, ఎర్రవల్లి ప్రాంతానికి చెందిన పాడ రామిరెడ్డి, గద్వాలకు చెందిన సత్య స్వరూఫ్, ఎర్రవల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కూర్వ వీరన్న, పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన కృష్ణయ్య, ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన వెంకటన్న, పెబ్బేరు మండలం చెర్మిల గ్రా మానికి చెందిన నాగిరెడ్డి, మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామానికి చెందిన నర సింహా రెడ్డి లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. గ్రామీణ ప్రజలు తమ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లు అనుమానం కలిగినా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కళ్యాణ్‌రామ్



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కళ్యాణ్‌రామ్

నవతెలంగాణ-వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్‌రామ్ అన్నారు. ఉమ్మడి మండలంలోని బెక్కెం గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న బీపీఎల్ క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నారు. యువకులు చెడు అలవాట్లకు లోనుకాకుండా క్రీడల వైపు మళ్లించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి, మాజీ ఉపసర్పంచ్ సుగుణరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు కృష్ణ, రామస్వామి, రాముడు, కురుమూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు



జేసీబీతో ట్రాక్టర్లలోకి మట్టి నింపుతున్న దృశ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలం జూరాల గ్రామ శివారులో గల సమాంతర కాలువ నుండి ఎలాంటి అనుమ తులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టిని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. మంగళవారం ట్రాక్టర్ల ద్వారా పట్టణ సమీపంలోని బాలకిష్టపురం వద్ద గల వెంచర్ల లోకి మట్టిని తరలించారు. ఈ విషయంపై తాసీల్దార్ షేక్ చాం ద్‌పాషను వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదని, మట్టి తరలించేందుకు ఎవరికి అనుమతి ఇవ్వలేదని తెలిపారు.

## లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- రూ.కోటితో ప్రత్యేక అలంకరణ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవీన వరాత్రోత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి మంగళవారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని రూ.కోటి 11 లక్షల పదకొండు వేల నూట 11 రూపాయలతో అలంకరించి ఆలయ పూజారి కిట్టుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 14న దిశా సమావేశం

నవతెలంగాణ- వనపర్తి

ఈనెల 14న దిశా సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి ఉదయం 11 గంటల నుండి ఐడీఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సంజయ్ నగర్ కాలనీలో 20 క్వింటాల బియ్యాన్ని సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా బొలెరో వాహనంలో రాయచూర్ కు తరలిస్తున్న 10 క్వింటాళ్ల బియ్యాన్ని ఏఎస్సై బీచుపల్లి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. మంగళవారం ఆత్మకూరు పౌరసంఫరా గోదాం ఇన్‌చార్జి చాణిక్య, తాసీల్దార్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని గోదాంకు తరలించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై బీచుపల్లి , డిప్యూటీ తాసీల్దార్లు వేణు, నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం అద్దాలు ధ్వంసం

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత పట్టణంలోని మరికల్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల ఇండియన్ ఏటీఎం తలుపు అద్దాలను సోమవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో పెద్దరాయి వేశారు. మంగళవారం ఉదయం ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి వచ్చిన పట్టణానికి చెందిన వారు గమనించి పట్టణవాసులు, విలేకరులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పట్టణంతో పాటు ఏటీఎం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

నవతెలంగాణ -వనపర్తి

జిల్లాలోని పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంవైఎస్ ఫంక్షన్ హాల్లో వనపర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టు సమాజానికి ప్రభుత్వానికి వారధిగా పని చేయాలన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సోషల్ మీడియా కన్వీనర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నేడు ఐడీఓసీలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-వనపర్తి

జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మలు సిద్ధం చేసుకొని మధ్యాహ్నం 3 గంటల వరకు ఐడీఓసీ ప్రాంగణానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com




## పాలాస్తీనపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని నిరసన

**నవతెలంగాణ-కల్వకుర్తి**

పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ ఈ యుద్ధం వల్ల ఎంతో మంది అమాయకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ యుద్ధాన్ని కొన్ని దేశాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. జర్మనీ నుంచి వలస వచ్చిన ఇజ్రాయిల్ ఈ యదులు జెరుసలెం ప్రాంతంలో తిష్ట వేసి దాడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరిషరాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దళిత బంధును కొనసాగించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న




**నవతెలంగాణ-బిజినేపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధును కొనసాగించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో 26వ ఆవిర్భావం దినోత్సవన్ని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంతటి కాశన్న మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళిత బంధువును కొనసాగించాలని పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ సీనియర్ నాయకులు హనుమంతు, బోనాసి సుబాకర్, శ్రీను, మేతరి కుమారా, డొక్కా చిన్న కుర్మ రాములు పాల్గొన్నారు.

## పక్క ప్రణాళికతోనే మెరుగైన ఉపాధి పనులు

- ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



**నవతెలంగాణ-వెల్దండ**

అధికారులు నిర్దిష్ట ప్రణాళికతో మెరుగైన ఉపాధి పనులు గుర్తించాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఉపాధి హామీ ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ పనుల గుర్తింపు ఎలా చేసుకోవాలనే అంశంపై శిక్షణతోనే అవసరమైన పనుల గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా పనులను ఎంపిక చేసి కూలీలకు ఉపాధి కలిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, శిక్షణ రిసోర్స్ పర్సన్స్ ఏపీఓ తాహిర్, నరసింహ, ఈశ్వర్ జి, ఈసీ దేవేందర్ గౌడ్, కిషన్ పాల్గొన్నారు.

## శ్రీనిధి బ్యాంకుల సహకారంతో జీవనోపాధి

- బీపీఎం అరుణా దేవి



**నవతెలంగాణ-తెలకపల్లి**

శ్రీనిధి బ్యాంకుల సహకారంతో మహిళా సంఘాలు జీవనోపాధులు అభివృద్ధి చేసుకోవాలని శ్రీనిధి బీపీఎంలు అరుణాదేవి, సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో వీఓఏలకు, సీసీలకు, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంక్ లింకేజీ, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సమైక్యాద్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా బ్యాక్ అండ్ పౌల్ట్రీ గ్రౌండ్ చేయుటకు 30 రోజుల కోడి పిల్లకు 85 నుంచి 100 రూపాయల చొప్పున తీసుకొని రెండు నెలలకు తిరిగి అమ్ముకొనుటకు స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలకు అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా డైరీ పాల ఉత్పత్తి కేంద్రాలు ఎక్కువ మొత్తంలో ప్రతి గ్రామంలో శ్రీనిధి ద్వారా బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని జీవనోపాధులు అభివృద్ధి చేసుకోవా లని సూచించారు.పుస్తక నిర్వహణ నెలకు నెలకు సంబంధించిన లావాదేవీలను పుస్తకంలో రాయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, సీసీలు నరసింహ, సుజాత, నిరంజన్, మల్లేష్ ఖాజాజీ, జగదీష్ బాబు, అరుంధతి, విజయ, పరహత్, భార్గవి, శ్వేత, నాగలక్ష్మి, ఉమా, అంజలి, శాంతి, రేణుక, నాగేష్, శ్రీనిధి, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడే కాన్సిరాం వర్ధంతి సభ

**నాగర్‌కర్నూల్ రూరల్ :** బీఎస్పీ వ్యవస్థాపకులు, మాన్యవర్ కాన్సిరాం 18వ వర్ధంతి సభను జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో ఉ. 10 గం.లకు నిర్వహించనున్నామని జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్(అడ్వకేట్) తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి జిల్లాలోని బీఎస్పీలోని అన్ని స్థాయిల నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట కళ్యాణ్, అసెంబ్లీ నాయకులు మడుగు నాగేష్, నాగరాజు పాల్గొన్నారు.న్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తులు



**నవతెలంగాణ-పెంట్లవెల్లి**

గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా మంచాలకట్ట, మాధవస్వామి నగర్ నుండి పెంట్లవెల్లికి వెళ్లే ప్రధాన రహదారిలోని బ్రిడ్జ్ కొంతమేరకు శిథిలావస్థకు చేరింది. గ్రామస్తులు భయంతో ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. భారీ వాహనాలు బ్రిడ్జిపై వెళ్లాలంటే ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సమస్యను గ్రామస్తులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి బ్రిడ్జి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కబీర్, సాయి, ఆసిఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో బ్యాంక్ మేనేజర్



**వెల్దండ :** మండల కేంద్రంలోని బుదార్‌పేట అంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత కు యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి అనిల్, రాజు, నాయకులు రాజయ్య, పూరి రమేష్, సైదులు, వజ్ర లింగం తదితరులున్నారు.

## జిల్లా గణాంక దర్శని పుస్తకం ఆవిష్కరణ



**నవతెలంగాణ-కందనూలు**

నాగర్‌కర్నూల్ జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ తయారు చేసిన జిల్లా గణాంక దర్శని జిల్లా హ్యాండ్ బుక్ అఫ్ స్టాటిస్టిక్స్ -2022-23ను మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి ప్రథంలో నడిపించడానికి గణాంకాలు అయువు పట్టని, ఈ సమాచారం అందరికీ ఉపయుక్తంగా ఉంటుందని తెలుపుతూ గణాంక శాఖ జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం లెక్కింపు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ప్రపంచానికి తెలుపుటలో తోడ్పడుతుందని తెలిపారు. ఈ గణాంక దర్శిని పుస్తకం ద్వారా గణాంకలు రూప కల్పన, సమాచారం ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవటంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని పలు అంశాలపై సమాచారం సేకరణ, విశ్లేషణ వలన జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, ఉప గణాంక అధికారులు, సీనియర్ సహాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం పట్ల.. తప్పుడు ప్రచారం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- మూడు గోదాములు ప్రారంభోత్సవం
- ముందంజలో కొండనాగుల సహకార సంఘం





**నవతెలంగాణ - బల్మూరు**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో మరోసారి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పరిపాలన కొనసాగుతున్నదని.. రైతు సంక్షేమం పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నవారు తెలుసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండనాగుల, తుమ్మన పేట గ్రామాలలో పీఏసీఎస్ గోదాంను, మండల కేంద్రంలోని గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మెనపేటలో ఏర్పాటు చేసిన రైతులు, ప్రజా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని, ప్రతిపక్షాల వారికి ఎలాంటి సందేహం వద్దని ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు రుణమాఫీలు రెండు దఫాలుగా విజయవంతంగా నిర్వహించామని, మూడో విడతలో కొంచెం ఆలస్యమవుతున్నదని ప్రధానంగా రేషన్ కార్డులు లేకపోవడం భార్యాభర్తల ఇద్దరి పేరు మీద బ్యాంకులలో అప్పులు ఉండడం వంటి సమస్యలతో కొంత ఆలస్యమవుతున్నదని వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్ళనట్లయితే రైతులకున్న సందేహాలు తొలగిపోతాయన్నారు. ఎవరో చెప్పిన మాటలు వినకుండా నేరుగా అధికారులను కలిసి సమస్యలను నివృత్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. వచ్చే 15, 20 రోజులలో కచ్చితంగా మూడో విడత కూడా రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎలాంటి చింతలు పెట్టుకోరాదన్నారు. రైతుబంధు ఎన్ని ఎకరాల లోపు ఉన్నవారికి వర్తిస్తుందని విషయంపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి పది ఎకరాల లోపు ఉన్నవారికి వర్తించేలా సర్వే రైతుల ద్వారా, ప్రజల ద్వారా తీసుకున్నామని, ఆ ప్రకారంగానే త్వరలో రైతుబంధు అమలవుతుందన్నారు. మండలంలోని కొండనాగుల వ్యవసాయ సహకార సంఘం రైతులకు రుణాలు ఇవ్వడంలో, వసూలు చేయడంలో ముందంజలో ఉన్నదని, ఇది చాలా మంచి విషయమన్నారు. మిగతా మండలాల సహకార సంఘాలు కూడా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుమ్మెనపేటలో ఏర్పాటు చేసిన 2500 మెట్రిక్ టన్నుల గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గోదాంలకు భద్రత చర్యలు తీసుకుని సీసీ కెమెరాలు గాని, వాచ్‌మెన్ గాని ఏర్పాటు చేసుకోవాలన్నారు. గోదాంకు ప్రహరీ గోడ, తుమ్మెనపేటలో చెరువు నీరు నిలిచే చోట లేవల్ చేసి రోడ్డు వేయడం చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాన్ని కూడా త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమాలలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కొండనాగుల సీఈఓ రాజ వర్ధన్ రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, శ్రీపతిరావు, ఖదీర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## దసరా వరకు అభివృద్ధి పనులు అన్ని పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే



**వంగూరు :** మండలంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో అభివృద్ధి పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తదితర అంశాలపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లతో కలిసి పరిశీలించారు. దసరా పండుగ రోజు వరకు అభివృద్ధి పనులు అన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనుల నిర్మాణంలో వేగవంతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కేవీయస్ రెడ్డి, వేమారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా

- సిటీ కళాశాల తెలుగు విభాగాధిపతి కోయీా కోటేశ్వరరావు




**నవ తెలంగాణ-కందనూలు**

తెలుగు విభాగాధిపతి సిటీ కళాశాల హైదరాబాద్ సమాజంలో సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా అని, విలక్షణమైన భావాలతో ప్రశ్నించే గొంతుకగా, పేదలవైపున కవిత్వాన్ని రాసిన నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా అని సిటీ కళాశాల తెలుగు విభాగాధిపతి కోయీా కోటేశ్వరరావు అన్నారు . మంగళవారం తెలంగాణ సాహితి నాగర్‌కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో మహాకవి జాషువా జయంతి సందర్భంగా జాషువా సాహిత్య సమాలోచన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డా.వి.భానుచంధర్ సభాధ్యక్షత వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ ఆయన కవిత్వంలో కారల్ మార్క్స్ అంబేద్కర్, బుద్ధుడు, గాంధీ, నేతాజీ ఉన్నారని, ఆయన కవిత్వం మంతా అనగారిన వర్గాల చైతన్యం కోసం తెలుగు సాహిత్యంలో కవిత్వాన్ని సృజించాడన్నారు. ఆధునిక కవిత్వంలో శ్రీశ్రీ ఉంటే సామాజిక కవిత్వంలో జాషువా ఉన్నాడని దృక్పథాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని వివరించారు. జాషువా రచనలలో ప్రధానమైనవి గబ్బిలం ఫిరదౌసి ముంతాజ్ హాల్ ప్రసిద్ధమైనవన్నారు. జాషువా గొప్ప రాజకీయ చైతన్యం ఉన్న కవి జాషువా అని కొనియాడారు. జాషువా విద్యార్థిగా అనేక అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్నాడని, ఆనాడు అగ్రవర్ణ కవులకు దీటుగా పద్యాన్ని సృజించాడని, పట్టపగలు దివిటీలను వెలిగించి గండపెండేరం తొడిగి జాషువాను ఊరేగించారన్నారు. జాషువా గబ్బిలంలోని పద్యాలను ఉదహరిస్తూ దళితులకు దేవాలయ ప్రవేశంలేదు, చదువుకోవడం నిషేధం, సంక్షేమ రంగాలలో వెనుకబాటుతనం, సాంఘీక దురాచారాలు, సమాజాన్ని పీడిస్తున్న అవమానాలను 'గబ్బిలం' కావ్యంలో ప్రధానంగా రాశారన్నారు. సభలో వెంకట్ పరిమళ్, సంబరాజు రవిప్రకాష్, అబ్దుల్లా, వల్లభాపురం జనార్దన్, వహీద్ ఖాన్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఖాజామైనద్దీన్, ప్రమోద్, వనపట్ల సుబ్బయ్య, ఎదిరెపల్లి కాశన్న, రామ్ పెరుమాండ్లు, మురళీదర్ రావు, చిక్కొండ్ర రవి మద్దిలేటి, కందికొండ మోహన్ ఇద్రీస్, ముచ్చర్ల దినకర్, డి.రాములు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనులు క్రీడాకారుల సత్తా

**నవతెలంగాణ-కందనూలు**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనూలు క్రీడాకారులు సత్తా చాటారని అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఈ నెల 8, 9 తేదీలలో హనుమకొండలోని జహరలాల్ నెహ్రు ఉస్మాన్య సింథటిక్ ట్రాక్‌లో జరిగిన 10వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. క్రీడాకారులు పథకాలు సాధించడం పట్ల శిక్షకులను సుబ్బారావు, పరశురాముడు, సురేష్, బిక్షపతిలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినందించారు.

# ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి

- విద్యా పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ



**నవతెలంగాణ-కందనూలు**

తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాఠశాలలకు బడ్జెట్ పెంచాలని, ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ ద్వారా బడ్జెట్‌ను పెంచి విద్యార్థులకు గుణాత్మకమైన, నైపుణ్యమైన విద్యను అందించాలని విద్యా పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జక్క రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 25ను తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందని ముఖ్యమంత్రి ప్రతి తండాలో పాఠశాల తెరిపిస్తానని ప్రజలకు మాట ఇచ్చి ఇప్పుడు పాఠశాలలను మూసివేయడం తగదన్నారు. వెంటనే జీవో నెంబర్ 25ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మూడో తరగతి వరకు అంగన్వాడీ టీచర్లకు అప్పజెప్పడం అశాస్త్రీయమని, మూడో తరగతి వరకు అప్పజెప్పితే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు కనుమరుగైపోయే ప్రమాదముందన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన స్రవంతిలో ఉన్న దాదాపు 30వేల పాఠశాలలను బలోపేతం చేసి పేద వర్గాల బిడ్డలకు విద్యను అందించాలన్నారు. ఇప్పుడొస్తున్న ఇంటర్నేషనల్ పాఠశాలలు కాదు. అందరికీ సమానమైన సమాన విద్య అందే పాఠశాలలైన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరినారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సి.వెంకట్ మాట్లాడుతూ విద్య ప్రభుత్వ రంగంలో ఉన్నప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డీఎస్ఎఫ్, జిల్లా నాయ కత్వం పాల్గొని ప్రసంగించారు. సీఐటీయూ నాయకులు ఆర్.శ్రీనివాసులు తమ సందేశమిచ్చారు. జిల్లా నుండి వచ్చిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యా యులు సూచనలు, సలహాలు చేసి భవిష్యత్తులో ఒక విద్య ఉద్యమం ప్రజలతో మమేకమై చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించారు. సమావేశంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు శోభన్ బాబు కిరణ్ వెంకటస్వామి తిరుపతయ్య సురేష్ చెన్నయ్య నరసింహులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘ నూతన జిల్లా అధ్యక్షునిగా గట్టు శ్రీనివాసులు

**నవతెలంగాణ-కందనూలు**

నాగర్‌కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులుగా గట్టు శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ పర్యవేక్షణలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యనిర్వాహక సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా గట్టు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల సుధాకర్, జిల్లా కోశాధికారిగా పడకంటి రాజును జిల్లా కార్యనిర్వకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో సగరులు విద్య రంగంలో, ఆరోగ్య రంగంలో, ఉపాధి అవకాశాలలో, ఆర్థిక, రాజకీయ రంగంలో అవకాశాలను మెరుగుపరచుకోవడానికి నూతన జిల్లా కార్యవర్గం జిల్లాలోని సగరులందరిని కలుపుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు కొమ్ముల బాలయ్య, సలహాదారులు అల్లం రాములు, కొమ్ముల జానకిరాములు, కొమ్ముల శ్రీనివాసులు, కొమ్ముల వెంకటయ్య, వావిలాల లక్ష్మయ్య, గుంటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# హడావిడిగా చేప పిల్లలు వదిలిన అధికారులు

- ఒక్క బండిలో లక్ష చేప పిల్లలు
- నాసిరకం చనిపోయిన పిల్లలను పరిగణలోకి తీసుకోలేదు
- మత్స్య జిల్లా అధికారి, కాంట్రాక్టర్ కనుసన్నల్లో వ్యవహారం



**నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు నాణ్యమైన చేపలు అందించేందుకు గైడ్ లెన్స్ రూపొందించారు. వాటికి విరుద్ధంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కాంట్రాక్టర్ అధికారుల కనుసనలలో సోమవారం కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం శ్రీవారి సముద్రంలో చేప పిల్లలను వదిలారు. హడావుడిగా అక్కడికి వచ్చిన అధికారులు సింగోటానికి చెందిన మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు ఒకటే కావడంతో తమ కనుసనల్లోనే పూర్తిగా నాణ్యత పరిశీలన చేపలు చేయకుండా హడావిడిగా చేపలను వదిలేసి వెళ్లిపోయారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సైజు 8 నుండి 100 సేమీ, ఒక కేజీ లెక్క ప్రకారం 250-300 లోపు తూకం రావాల్సి ఉంటుంది. ఈ విషయంలో అధికారుల లెక్క అనుమానానికి దారి తీస్తుంది. జిల్లా మత్స్య శాఖ అధికారి లెక్కల ప్రకారం ఒక బండి డీసీఎంలో లక్ష చేప పిల్లలు వచ్చాయని, రోహు 50వేలు, కట్ల 40వేలు, మిరియాల 10వేలు వదిలినట్లు అధికారి చెప్పారు. కానీ ఒక బండ్లో మొత్తంగా వచ్చిన చేపలకు ఆక్సిజన్ అందక ఉక్కిరిబిక్కిరి ఒత్తిడి ఎక్కువై చనిపోవడానికి కారణమవుతాయి. అది గమనించకుండా హడావుడిగా పోసేశారు. డీసీఎంలో ఉన్న చేప పిల్లను సైజులవారిగా కాంట ద్వారా పూర్తిగా పరిశీలన చేయలేదని అర్థమవుతుంది. నాసిరకం చేప పిల్లలను, చనిపోయిన వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా వదిలారని, అందులో చనిపోయినవి ఎందుకు లెక్క చేయలేదని అనుమానం వ్యక్తపరిచారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులకు కమిటీ వారికి ఈ విషయాలు తెలిసినా తెలియనట్టు ఉండడానికి గల కారణాలు ఏంటని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇదేవిధంగా విడుస్తున్న చేపల్లో మరి ఏం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ చేప పిల్ల విడుదల పట్ల నిఘా పెట్టాలని చేప పిల్లల కాంట్రాక్టర్ మత్స్య శాఖ ఏడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కమిటీ వారి కమిటీకి తెలియకుండా ఉంటుందా లేదా వీరైన ప్రశ్నించకపోవడం శోచనీయమని, వీరి లోగుట్టు పేరు మాల కెరుకని అనుమానం వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికైనా సంఘం మత్స్యకారులు ప్రజా ప్రతినిధులు చేపలను పూర్తిగా అన్ని విధాలుగా పరిశీలన చేసి రిజర్వాయర్లలో, చెరువులలో విడువాలని పలువురు, సంఘం మత్స్యకారులు కోరుతున్నారు.

## హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ



**నవతెలంగాణ-తిమ్మాజిపేట**

అన్ని రకాల హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, బీర్‌బాటిల్ పేలి కాళ్లకు గాయాలు కాకుండా సంవత్సరానికి రెండు జతల షూ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాం హమాలీలతో సమావేశమయ్యారు. కార్మికుల అన్ని సంక్షేమ పథకాలు అందే వరకు వారి పక్షాన నిరం తరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మద్యం గోదాం హమాలీ కార్మికులు వెంకటయ్య, ఆంజనేయులు, కృష్ణ, మధు, సి.బాలయ్య, పి.రాజు, ఉదయ్ జీవన్, తదితరులు వున్నారు.

## కొనసాగుతున్న దుర్గా దేవి శరన్నవరాత్రులు

**నవతెలంగాణ-వంగూరు**

మండల కేంద్రంతో పాటు కోనాపూర్ రంగాపూర్, పోల్కంపల్లి గ్రామాలలో ప్రతిష్టాపించిన దుర్గాదేవి శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మిదేవి అవతారంతో ఉన్న దుర్గాదేవికి లక్ష్మిదేవి అవతారంతో పాటు వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రతి స్థాపించిన దుర్గాదేవి పూజ కోనాపూర్‌లో ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంద రాజేందర్‌రెడ్డి, ధర్మారెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వాసు, మల్లేష్, సందీప్ రెడ్డి అరుణ్, సురేష్, ఆజాద్ సేన సంఘ సభ్యులున్నారు.





**తెలకపల్లి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం దుర్గాదేవి 6వ రోజు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జిల్లా నుంచి 210మంది అభ్యర్థుల ఎంపిక



**నవతెలంగాణ-కందనూలు**

జిల్లాలో డీఎస్సీ 2024లో వివిధ కేటగిరిలలో నోటిఫై చేసిన 231 పోస్టులకు గాను జిల్లా నుంచి 210 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను బుధవారం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించనున్నట్లు తెలిపారు. డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల వివరాలను డీఈఓ నాగర్‌కర్నూల్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. వారందరూ బుధవారం ముఖ్యమంత్రి చేత ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడానికి ఎల్‌బీ స్టేడియం హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుందని, ఉదయం 7గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో సంబంధిత లైసెన్ ఆఫీసర్లకు మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో విద్యాశాఖ అధికారులకు రిపోర్ట్ చేయాలన్నారు. ఉపాధ్యాయులను హైదరాబాద్ తీసుకెళ్లేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రవాణా సదుపాయాలపై డీఈఓను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు సకాలం లో చేరుకోవాలని సూచించారు.

## ధాన్యం కొనుగోళ్లలో..
## వ్యవసాయాధికారుల పాత్ర కీలకం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

వరిధాన్యం కొనుగోళ్లలో వ్యవసాయశాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏవోలు, ఏఈఓ లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చి విక్రయించేలా ఏఈఓ లు రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. క్లస్టర్ల వారీగా కొనుగోలు కేంద్రాల పరిధిలో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం అమ్మకానికి వస్తుందనే సమాచారాన్ని ఏఈఓ లు నమోదు చేసుకుని ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన సన్నరకం ధాన్యాన్ని ఏఈఓ లు నిర్ధారించి రైతులకు టోకన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో సన్న రకానికి బదులు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. గతేడాది కొనుగోళ్లలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు టోకన్లు ఇవ్వాలని, వర్షానికి ధాన్యం తడిసిపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోనే జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై డీఎం దేవదాస్, సహాయ వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట, సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్ర హాన్ని ఎస్పీ యోగేష్ గౌతమ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సు లతో జిల్లా ప్రజలంతా సుఖ సంతో షాలతో, శాంతి యు తంగా ఉండాలని, దేవి నవరాత్రి ఉత్సవాలను జిల్లాలో ప్రజలంతా వైభ వంగా శాంతియుతంగా జరుపు కోవాలని అన్నారు. దుర్గామాత మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ నుంచి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సింగారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ - నారాయణపేట

ఆశ్వయుజ పంచమి పురస్కరించుకొని శక్తిపీఠం అధిష్టాన దేవత మహాలక్ష్మి అమ్మవారు లలితా త్రిపురసుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు . మంగళవారం ఉదయం 10:30 అమ్మవారికి అభిషేకం, అర్చన శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు నడిమింటి మురళీధర్ దంపతులు, బైసాని రమేష్ దంపతులు నిర్వహించి తదుపరి లలితా దేవీహోమం ,మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 5:00 గంటల నుంచి 5:45 నిమిషాల వరకు మహిళా భక్తులచే సామూహిక లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించారు. 6:30 జ్ఞాన యజ్ఞంలో భాగంగా బ్రహ్మ శ్రీ కల్వకుర్తి శ్రీనివాస రాఘవా చార్యులు ప్రవచనం, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొట్టం సుదర్శన్ రెడ్డి దంపతులను సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమం అనంతరం రుత్విక్ అభిరాం చె భగవద్గీత శ్లోకాల పఠనం, చింతా జయశ్రీ సంగీత కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహా మంగళ హారతి, భక్తులకు అన్నదానం చేశారు.

## ప్రవళికకు ఘన సన్మానం



మల్దకల్‌లో..



గట్టులో..

నవతెలంగాణ - మల్దకల్ / ధరూర్ / గట్టు

మండల కేంద్రానికి చెందిన ఆర్.ప్రవళిక నీటి పరీక్ష ఫలితాలలో విద్యార్థిని ప్రవళిక ఎంబీబీఎస్ సీట్ సాధించింది. ఈ శుభ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆశ పోగు జాన్, ఉపసర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ , వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్టు రాముడు, బిజ్వారం ఎస్.తిరుమలేష్, తాటికుంట తిరుమల్, మల్దకల్ వెంకటన్నలు మంగళవారం ప్రవళిక నివాసానికి చేరుకొని శాలువాతో పాటుగా పూల మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతూ రాజారత్నం ప్రభావతిల కుమార్తె నీట్‌పరీక్ష ఫలితాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లిదండ్రులను అర్థం చేసుకొని చదువుకోవాలని అన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థిని ఆర్.ప్రవళికను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఆర్ ప్రవళిక ఉన్నతమైన డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. గట్టు మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ జి. శ్రీనివాస్ కుమార్తె యు. సాయిస్ఫూర్తికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంగా ఏపీవో రమేష్‌గౌడ్ సాయి స్ఫూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కాన్షీరామ్ వర్ధంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ - గట్టు



బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థా పకులు మాన్యశ్రీ కాన్షీరామ్19వ వర్ధంతిని జయప్రదం చేయాలనీ బీఎస్పీ గద్వాల నియో జకవర్గ ఇన్‌చార్జ్ బం డారి ఎస్. రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 9వ తేదీన ఆయన వర్ధంతి సందర్భంగా బుధ వారం జిల్లా కేంద్రానికి సమీ పంలో ఉన్న హరిత టూరిజంలో సమావేశం ఏర్పా టు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాంసెఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న, అఖిల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ - గట్టు



బతుకమ్మ సంబరాలలో భాగంగా మండలంలోని ఆలూరు గ్రామంలోని అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో రెండవ అంగ న్వాడీ సెంటర్‌లో గట్టు మండ లంలోని ఇందువాసి సెక్టర్ సంబంధించి ఆయా గ్రా మాల బోయల గూడెం, హిందువాసి, లింగాపురం , రాయపురం , తారాపురం, వాయలకుంట తండా, బింగు దొడ్డి తండా , నల్ల గట్టు తండా, ఆలూరు తదితర గ్రామాలు కలిసి బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వాసంతి ,అంగన్వాడీ టీచర్లు పాటలు పాడుతూ ఆటలాడుతూ బొడ్డెమ్మలు వేశారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని నీలిపల్లి గ్రామంలో జములమ్మ పరశురాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు హా జరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాసు హనుమంతు నాయుడిను గ్రామస్తులు, కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, శివారెడ్డి, కురువ కిష్టన్న, మద్దిలేటి, బాసు గోపాల్, తిమ్మప్ప గౌడ్, నరసింహులు,ఆంజనేయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ..
## భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం పరిశీలించారు. చివరిదశలో ఉన్న ఎస్హెచ్‌ఓ గది, ఫిర్యాదుదారుల హాల్, లాకప్‌లను, పోలీస్ సిబ్బంది విశ్రాంతి గదిని పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు, ఎలక్ట్రానిక్, నీటి వసతి తదితర పనులను ఫినిషింగ్ వర్క్ వేగవంతంగా, త్వరగా పూర్తిచేయాలని, పోలీస్ స్టేషన్లో ఉపయోగించే ఫర్నిచర్ తదితర స్టేషనరీని నాణ్యమైనవిగా ఉండాలని అధికా రులకు ఎస్పీ సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజలకు త్వరలో సమర్థవంతంగా సేవలు అందించడానికి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు, హౌసింగ్ ఏఈ సాయి కుమార్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని గద్వాల జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు.మంగళవారం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని సి బ్బంది హాజరు పుస్తకాన్ని తనిఖీ చేసి సిబ్బంది ఎప్పటి కప్పు డు ఆసుపత్రికి సమయానికి హాజరై, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయ కూ డదని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలోని ఔట్ పే షెంట్ , ఇన్ పేషెంట్ వివరాలను కంప్యూటర్ ద్వారా పరి శీలించి, వివరాలను ఆన్ లైన్ లో సక్రమంగా నమోదు చేయా లని అన్నారు. ఫార్మసీలో అందుబాటులో ఉన్న అన్ని మందులు సక్రమంగా, ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మందుపై స్పష్టమైన పేర్లతో లేబుల్స్ ఉండాలని, మందులను వర్గీకరించి, గందరగోళం లేకుండా చక్కగా అమర్చాలని సూచించారు.

ఫార్మసీ పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా నిరంతరం శుభ్రత పాటించాలన్నారు. ఎక్స్‌రే, ఈసీజీ, డయాలసిస్ యూనిట్లను కూడా పరిశీ లించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసు కోవాలని సూ చించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెం చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, రోగులకు ల్యాబ్ టె స్టులు త్వరగా పూర్తి చేసి రిపోర్టులు సమయానికి అందిం చాల న్నారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను పరిశీలించి, ఎల్ల ప్పుడూ అవసరమైన రక్తం నిల్వ ఉండేలా చూడాలని ఆదే శించారు. ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవ సరమైన చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిష నర్ సరస్వతి, డాక్టర్స్ లక్ష్మమ్మ, ఫణీంద్ర ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఊట్కూర్/ క్రిష్ణా / మక్తల్



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సీఎం రిలీఫ్ ఫండ్ , షాదీముబారక్ , కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసా గుతుందని అన్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. తెలం గాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పనిచే స్తుందన్నారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ చింత రవి, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ మండల నాయకులు కొక్కు శంకర్ , మోహన్ రెడ్డి , సమీ , మల్లేపల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ శివరామరాజు(పగిడి మారి) అలీమ్ , ఓబ్లాపూర్ వెంకటేష్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

**పేదలకువరం కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ ..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకం పేదలకు వరం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం క్రిష్ణా మండల కేంద్రంలోని రైతు వేదిక మందిరంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 130 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దన్నారు. త్వరలోనే ఇంకా మిగిలిన సంక్షేమ పథ కాలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ గ్రామాలకు సంబంధించి 163 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

- జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్

నవతెలంగాణ - మల్దకల్



బాల్య వివాహాలను నిర్మూలిద్దాం అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కుర్తిరావుల చెర్వు గ్రామం లో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామ, మండల , జిల్లాలో కొంతమంది వ్యక్తులతో ఏర్పడే బృందం అని అన్నారు.బాలలపై ఏవిధమైన వేధిం పులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అన్నారు. బాలల హక్కులను కాపాడడంలో వారికీ ఎదురయ్యే సమస్యలు పరిష్కరించడంలో ఈ కమిటీలు పని చేస్తాయని అన్నారు. బాలలు బడికి వెళ్లాలా చూడడం, బాలలపై వేధింపులు జరగకుండా చూడడం, బాల్య వివా హాలను అరికట్టడం , పిల్లలు పనులకు వెళ్లకుండా చూడడంతో పాటు బాలల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాయని అన్నారు. బాల్యం పిల్లల హక్కు అని, స్వేచ్ఛయుత వాతావరణంలో బాలలు పెరగా లన్నారు. ఇందులో భాగంగా బాల్య వివాహాలు బాల కార్మికులు బాలలపై జరిగే శారీరక, మనషిక , లైంగిక వేధింపులు నుంచి కాపాడాలని పేర్కొన్నారు. బా లలు వేధింపులకు గురైతే 108 ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరు మలేష్, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి దేవి, ఎలిశమ్మ, ఆశావర్కర్లు సరిత, శాంత కుమారి గ్రామస్తులు పాల్గొన్నారు .

ఇటిక్యాల - నవతెలంగాణ

ఇటిక్యాల మండలం చాగాపురంలో మంగళవారం గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇటిక్యాల మండల సూపర్వైజర్ పరమేశ్వరి , లీగల్ ఆఫీసర్ శివ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బీబీఏ (బచ్ పన్ బచావో ఆందోళన్) సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కొమ్ము చంద్ర శేఖర్ , గ్రామపంచాయతీ సెక్రటరీ రవి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ బాలలకు పౌష్టికాహారం అందించాలని, బాలల హక్కులను కాపాడాలని సూచించారు. విద్యార్థు లందరూ పాఠశాలకు హాజరు కావాలని, బాల కార్మి క వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య వివాహలు, పిల్లల అక్రమ రవాణా , పిల్లలపై లైంగిక వేధింపులు మొదలగు అంశాలపై వివరించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిషేధించడానికి ముందుగా ప్రాథమిక విద్యని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ సరోజ , చిట్టెమ్మ , అంగన్వాడి టీచర్లు రాఘవేంద్రమ్మ, భాగ్యమ్మ, చంద్రకళ, ఉమ, కృష్ణవేణి, పార్వతమ్మ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ట్రాక్టర్ పట్టివేత .. కేసు నమోదు

నవ తెలంగాణ - నర్వ

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు నర్వ ఎస్సై సీ కురుమయ్య పేర్కొన్నారు. ఆత్మకూర్ మండలానికి చెందిన కుమ్మరి శంకర్ తండ్రి కిష్టప్ప అను వ్యక్తి నర్వ మండలంలోని పెద్ద కడ్మూర్, బెక్కర పల్లి గ్రామాలకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు నర్వ పోలీసులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు.. బెక్కర్పల్లి,పెద్ద కడ్మూర్ కి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకుని డ్రైవర్ కుమ్మరి శంకర్ ను విచారించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## ఉపకార వేతనాలకు..
## నూతనవిధానంలో దరఖాస్తులు చేసుకోవాలి

- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 2024 -25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాలకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్,రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయని పేర్కొన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్సైట్లో నూతన, రెన్యు వల్ రిజిస్ట్రేషన్లో భాగంగా ఆధార్ కార్డ్ నంబర్ సమర్పించి, ఎస్సెస్సీ వివరాలతో సరిచేసుకోవాలన్నారు. రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒకవేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థితో ఉన్న రికార్డ్ ఆధారంగా మీసేవ కేంద్రాల్లో అప్డేట్ చేయాలన్నారు. మూడోదశలో గతంలో మాదిరిగా ఉపకార వేతనాల వివరాలను నింపి, దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకుజిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ భూములను కాపాడాలని గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ మల్లయ్య విన్న వించారు. జిల్లాకు అదనపు కలెక్టర్‌గా విచ్చే సిన లక్ష్మీనారాయణని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, అటు వంటి భూముల్లో ఎవరైనా కబ్జా చేసి ఉంటే వాటిని వెనక్కి తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మండల ఆఫీసులలో బడుగు బలహీన వర్గాల వారు భూముల సమస్యలు పరిష్కారం కాకా ఇబ్బందులకు గురవుతూ నిరంతరం మండలం చుట్టూ తిరుగుతూ ఉన్నారని, వారి సమస్యలను తహసీల్దార్లు పరిష్కరించే విధంగా కృషి చేయాలని విన్నవించారు. ఆయన వెంట మాధవ్ ఉన్నారు .

## క్రీడాకారుడికి ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన బీ.తిమ్మయ్య కుమారుడు రాఘవేంద్ర 34వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలో పాల్గొన్నాడు. దీంతో క్రీడాకారున్ని గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఉన్నత స్థానాలకు ఎదిగి గ్రామం , తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని సూచించారు. గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు రాఘవేంద్రను అభినందించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, భీమకవి రెడ్డి, బాలయ్య , శివ శంకర్ , లింగయ్య గౌడ్ , గోవర్ధన్ రెడ్డి , బాలప్ప , గోవిందు , వెంకటప్ప, హన్మంతు,రాఘవేందర్ గౌడ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు వాటి శ్రీహరి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కళ్యాణ్ లక్ష్మిషాదీ ముబారక్ లబ్దిదారులు, జిల్లా, మండల, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళ, కిసాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బతుకమ్మ సంబురాల్లో అపశృతి..

- మాటమాట పెరిగి గొడవకు దిగి కత్తితో దాడి
- దాడిలో ఆర్మీజవాన్‌కు తీవ్ర గాయలు, ఆసుపత్రికి తరలింపు
- పోలీసుల అదుపులో దాడికి పాల్పడిన యువకుడు

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం, రేవులపల్లి గ్రామంలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబురాల్లో అపశృతి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రేవులపల్లి గ్రామంలో ఓ ఇంటి వద్ద రాత్రి బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఇంటి పక్కనున్న యువకుడు కృష్ణ గట్టిగా సౌండ్ వస్తుందని బంద్ చేయలంటు వాదనకు దిగాడు. కొద్దిసేపు ఆగలంటు వారించిన విన కుండా గొడవకు దిగి వారిపై పిడిగుద్దులతో దాడికి దిగాడు. ఇంతలో అక్కడే ఉన్న ఆర్మీ జవాన్ వారించడానికి వెళితే సహనం కోల్పోయిన కృష్ణ ఇంట్లోకి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి ఆర్మీ జవాన్‌పై దాడి చేశాడు.. దాడిలో తీవ్రంగా గాయపడిన ఆర్మీ జవాన్‌ను చికిత్స కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. గొడవ దిగి దాడికి పాల్పడిన కృష్ణని అదుపులోకి తీసుకున్నట్లు ధరూరు ఎస్సై జే అబ్దుల్ సుకుర్ తెలిపారు.